# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

తడ, జూలై 3 ప్రభాతవార్త



తడ మండలంలోని పలు సాయిబాబా మందిరాల్లో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బోడిలింగాలపాడు వద్దనున్న ఆలయంలో తెల్లవారుజాము నుంచే అభిషేకాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హారతులు, భజనలు చేశారు. ఇటీవలే ఈ ఆలయం ప్రసిద్ధి చెందడంతో తడ, తడకండ్రిగ గ్రామాలతో పాటు సమీప ప్రాంతాల నుంచి కూడా విరివిగా భక్తులు పాల్గొని అభిషేకాలలో పాలుపంచుకున్నారు.




## ఆషాడమాస గురుపౌర్ణమిన

# గరుడునిపై వేంకటేశ్వరుడు

తిరుమల, జులై 3ప్రభాతవార్తప్రతినిధి:



దేవతలకు ఎంతో పవిత్రమైన ఆషాడ మాసంలో గురుపౌర్ణమివేళ సోమవారం రాత్రి ఏడుకొండల వేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామి తనకెంతో ఇష్టమైన గరుడ్మంతునిపై ఊరేగి భక్తులను కటాక్షించారు. సోమవారం రాత్రి 7గంటలకు వాహనమండపంవద్దనుంచి భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం ఆలయ మాఢవీధుల్లో సాగింది. గరుడవాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి



తిరుపతి కలెక్టరేట్, జులై 3, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్ధవంతంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డికె బాలాజీతో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు డిఆర్‌ఓ కోదండ రామిరెడ్డి, ఎస్‌డిసి శ్రీనివాసులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. మొత్తం 166 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా స్పందనకు హాజరైన వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# కన్నులపండువగా అమ్మణ్ణికి కలశాభిషేకం



సూళ్లూరుపేట, జూలై 3 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో ఆషాఢ గురుపౌర్ణమిని పురస్కరించుకొని అమ్మణ్ణికి కన్నులపండువగా కలశాభిషేకాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోని యాగ మండపంలో గోమాతకు పూజలు చేసిన అనంతరం మహా చండీయాగాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం వరకు యాగాన్ని కొనసాగించి పూర్ణాహుతితో ముగించారు. అనంతరం అమ్మణ్ణి ఉత్సవ విగ్రహానికి 108 కలశాల జలంతో కలశాభిషేకం జరిపారు. ఉభయకర్తలుగా ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, కోమలి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తానంకి నానాజి, ట్రస్టుబోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్, ఓలేటి బాల సత్యనారాయణ, ఎంఎం పద్మజ, ఎన్.నాగమణి, మాజీ ట్రస్టుబోర్డు సభ్యులు ఎం.అమరావతి, ఎం.శారద, ఆకుతోట రమేష్, కళత్తూరు రామ్మోహన్‌రెడ్డి, కళత్తూరు జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు ఆమూల్ డెయిరీ వరం

**- 98.5 శాతం హామీలు అమలు**
**రైతుకు పాడిపరిశ్రమతో లాభం చేకూర్చడానికి చర్యలు**
**- డిప్యూటీ సిఎం నారాయణస్వామి**



చిత్తూరు, జులై 3 ప్రభాతవార్త:

ఆమూల్ డెయిరీ ప్రారంభించడంతో మహిళా రైతులకు వరం లాంటిదని డిప్యూటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ ఏర్పాటు పనులను పరిశీలించిన అనంతరం డిప్యూటీ సిఎం నారాయణస్వామి విలేకరులతో మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనేది సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. రైతు సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారని, రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ ద్వారా ఆదాయం పొందవచ్చునని పేర్కొన్నారు. ప్రజా సంకల్పయాత్రలో పాలకు లీటర్‌పై అదనంగా 4 రూపాయలు ఇస్తామని చెప్పిన మాట కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం చిత్తూరు నగరంలో మూతపడిన విజయ పాల డెయిరీని ఆమూల్ డెయిరీ సహకారంతో పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకొంటున్నారన్నారు. జిల్లాలో ఇప్పటికే ఆమూల్ డెయిరీకి పాలు పోయడంతో లీటరుపై రైతుకు అదనంగా రూ.15 ధర లభిస్తుందన్నారు. ఎన్నికల కంటే ముందే మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌తో సమానమని నమ్మిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ఇప్పటికే 98.5 శాతం హామీలను అమలు చేశారన్నారు. అలాగే నవరత్నాలు కార్యక్రమంతో కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్న సంక్షేమ పథకాలు అందించడం జరుగుతున్నదన్నారు. ఎక్కడికెళ్ళినా ప్రస్తుతం ప్రజలు జగనన్న నామస్మరణం చేసే పరిస్థితి వుండటంతో సంతోషంగా వుందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం గుడిపాల మండలం చీలాపల్లిలోని సిఎంసి ఆసుపత్రి ఆవరణలో 300 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేయనున్నారన్నారు. చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తుండటంతో చిత్తూరు ప్రజానీకం వైద్యం కోసం వేలూరు సిఎంసి ఆసుపత్రికి వెళ్ళాల్సిన అవసరం వుండదని, ఇక్కడే వైద్యం చేసుకోవచ్చునన్నారు. చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పథకం అమలు అయ్యేలా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడుతానని ఆయన పేర్కొన్నారు.

# విజయ డెయిరీ పునఃప్రారంభంకు చర్యలు

**షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కసరత్తు**
**డెయిరీ, షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు చెల్లింపుకు చర్యలు : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

చిత్తూరు, జులై 3 ప్రభాతవార్త:

ఎన్నికల ముందు ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా చిత్తూరు జిల్లా రైతులకు ఇచ్చిన రెండు హామీలను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుకు చర్యలు తీసుకొంటున్నారని రాష్ట్ర భూగర్భ గనులు, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సిఎం వైఎస్ జగన్ చిత్తూరు పోలీస్ శిక్షణా మైదానంలో పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లను సిఎం పర్యటనల సమన్వయకర్త తలశీల రఘురామ్, కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎంపి రెడ్డప్ప, ఎమ్మెల్సీ ఆరణి శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మూతపడిన చిత్తూరు విజయ డెయిరీని ఆమూల్ సంస్థ ద్వారా పునఃప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు డెయిరీ నిర్మాణానికి శంకుస్థాపన, భూమిపూజ, అలాగే గుడిపాల మండలం చీలాపల్లి వద్ద 300 పడకల సిఎంసి ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలకు మంగళవారం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వస్తున్నారన్నారు. గతంలో పాదయాత్ర సందర్భంగా ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు విజయ సహకార డెయిరీ, చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీలను పునఃప్రారంభివడానికి చర్యలు తీసుకొంటామని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారన్నారు. చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీ పునఃప్రారంభించడానికి చిత్తూరు పరిసరాల్లో చెరకు పంట ప్రస్తుతం విరివిగా పండించడం



లేదన్నారు. గతంలో చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ నష్టాలతో నడిచిందన్నారు. ప్యాక్టరీని ప్రస్తుత పరిస్థి తులను అనుగుణంగా రైతులకు మేలు జరిగేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవడానికి ప్రయ త్నిస్తున్నామన్నారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ విజయా నందరెడ్డి, మొద లియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ రాజశేఖర్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, సమగ్ర శిక్ష ఎపిసి వెం కటరమణారెడ్డి, డిఆర్‌డిఎ పిడి తులసీ,అధికారులు పాల్గొన్నారు.

## నేడు సిఎం వైఎస్ జగన్ పర్యటన ఇలా...

చిత్తూరు, జులై 3 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం చిత్తూరులో మంగళవారం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన ఇలా సాగనుంది. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉదయం 10 గంటలకు మెసానికల్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ చేరుకొంటారు. అక్కడి నుండి ఉదయం 10.30 గంటలకు చిత్తూరు విజయ డెయిరీ చేరుకొని ఆమూల్ డెయిరీ సహకారంతో చిత్తూరు విజయ డెయిరీను పునఃప్రారంభించడానికి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాల్లో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొంటారు. అక్కడి నుండి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉదయం 10.55 గంటకు చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ చేరుకొని ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడి నుండి బయలుదేరి మధ్యాహ్నం 1.05 గంటలకు చీలాపల్లి సిఎంసి ఆసుపత్రి ఆవరణలో 300 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆపై మధ్యాహ్నం 1.30 గంటలకు సిఎంసి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి రేణిగుంట విమానాశ్రయంకు బయలుదేరి వెళ్తారు.

## డెయిరీల ప్రవేటీకరణతో

# పాడి రైతుల భవిష్యత్తు అందకారం

### -మాజీ మంత్రి అమరనాథరెడ్డి



పలమనేరు,జూలై 3,ప్రభాతవార్త:

ప్రభుత్వ డైరీలను ప్రవేటీ కరణ చేసి పాడి రైతుల భవిష్యత్తును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందకారంలోకి నెట్టారని మాజీ మంత్రి అమరనాథరెడ్డి విమర్శించారు.సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర పాడి రైతుల భవిష్యత్తు ప్రభుత్వం అమూల్ కాళ్ల కింద పెట్టారని విమర్శించారు.గుజరాత్‌కు చెందిన పాల ఉత్పత్తుల సంస్థ అమూల్‌కు ముఖ్యమంత్రి ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని,వేల కోట్ల ఆస్తులను స్థానికంగా ఉండే డైరీలకు కాదని ఉత్తరాది సంస్థలకు కట్టబెడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన విజయ డైరీ పునరుద్ధరణ పేరుతో సుమారు రూ.650 కోట్ల ప్రజాధనాన్ని కారుచౌకగా కేవలం ఏడాదికి రూ.కోటి లీజుకు 99 ఏళ్ల పాటు అమూల్‌కు అప్పగించడం దారుణమన్నారు.ఇప్పటికే శివశక్తి డైరీ పేరుతో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాడి రైతులను దోపిడీ చేస్తుంటే అమూల్ పేరుతో పెద్ద కుట్రకు తెరతీశారన్నారు. చిత్తూరు కలెక్టరేట్ సమీపంలో ఉన్న సుమారు 33 ఎకరాల విజయ డైరీ భూమిని ఈ ప్రక్రియలో కాజేశారని విమర్శించారు.జపాన్,జర్మనీల నుంచి వచ్చిన సుమారు రూ.30కోట్ల విలువైన డైరీ సామాగ్రిని కూడా అమూల్ పరం చేసింది జగన్ రెడ్డి ప్రభుత్వమన్నారు.

# సిఐ ఆవుల ఆనందరావు కల్‌రోడ్‌పల్లి వాసి

## తాడిపత్రిలో ఆత్మహత్యపై గ్రామస్థులు వేదన



చంద్రగిరి, జూలై 3 ప్రభాతవార్త:

సిఐ ఆవుల ఆనందరావు సొంతూరు చంద్రగిరి మండలం, కల్‌రోడ్ పల్లి కావడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. అనంతపురం జిల్లా, తాడిపత్రిలో టౌన్ సిఐగా విధులు నిర్వహిస్తున్న ఆవుల ఆనందరావు ఆత్మహత్యకు పాల్పడటంతో ఇటు గ్రామంలో, అటు పోలీసు శాఖలో విషాధం నెలకొన్నది. ఉమ్మడి కడప జిల్లాలో ఎస్‌ఐగా, సిఐగా విధులు నిర్వహించిన ఆయన తిరుమల, కళ్యాణీ డ్యామ్ వద్ద గల పిటిసిలో పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసు విచారణలో వెళ్ళడికావాల్సి వున్నది. ఆనందరావు భౌతికకాయం సోమవారం సాయంత్రం సొంతూరుకుచేరుకోవడంతో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు,గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు.

## గరుడ వాహనంపై శ్రీ మహావిష్ణువు



చంద్రగిరి, జూలై 3 ప్రభాతవార్త:

గరుడ వాహనంపై శ్రీ మహావిష్ణువు అలంకరణలో శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం రాత్రి స్వామి వారిని వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి గరుడవాహనంపై అధిష్టింపజేశారు. చిద్విలాసంతో తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాథ్, సూపరింటెండెంట్ తేనెపల్లి వెంక టస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఏవిఎస్‌ఓ సురేంద్ర, విఐ ప్రతాప్, ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ద్రౌపదీ సమేత ధర్మరాజుల ధ్వజావరోహణం



శ్రీకాళహస్తి, జూలై 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజావరోహణ కార్యక్రమాల్ని స్థానిక ఆచారాలు,సంప్రదాయాల మేరకు కన్నుల పండువగా నిర్వహించారు. సుమారు 1500 మంది చీరల్ని అందించారు. వాటిని ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు.వాటిని సోమవారం ధ్వజా వరోహణం జరిపారు. భక్తులు సమర్పించిన చీరల్ని తీసుకోవచ్చు. ఆలయం వద్ద 101 మంది కౌరవుల పేరుతో పిండ ప్రధానం చేశారు. ఆగ్నిగుండంలో పాలుపో శారు. శాంతి పూజలు జరిపారు. అనంతరం మేళ తాళాలు మంగళవా యిద్యాలు,స్థానిక సంప్రదాయం మేరకు పూజల్ని దయానందం పూజారి సూచనల మేరకు జరిపారు. తరువాత ధ్వజావరోహణ జరిపారు.ఈ కార్యక్ర మాల్ని ఆలయ ఇన్‌చార్జి వెంకటస్వామి, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ఉత్సవాల ఇన్‌చార్జి వెంకటస్వామి దఫేదార్ సుబ్బయ్యల సారధ్యంలో తదిత రులు నిర్వహించారు.పూజారి దయానందం, పురుషోత్తంలు సంప్రదాయ బద్ధం గా కార్యక్రమాల్ని జరిపించారు. అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, సమా య నిర్వహాణాధికారి లోకేష్‌రెడ్డి, పర్యవేక్షకులు శ్రీహరి, కోదండపాణి, పౌరోహి తుడు అర్ధగిరి స్వామి ఆలయ అర్చకులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మణికంఠేశ్వరాలయంలో వైభవంగా శాకాంబరి అలంకారం



**తొమ్మిది టన్నుల కూరగాయలు, పండ్లు వినియోగం -కిక్కిరిసిన భక్తజనం**

కాణిపాకం, జూలై 3 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాయలంలో అమ్మవార్లకు ఆషాడ పౌర్ణమి సందర్భంగా సోమవారం శాకాంబరి అలంకారంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయంలోని శ్రీమరగదాంభిగా దేవి, దుర్గాదేవి అమ్మవార్లకు వివిధరకాల కూరగాయలు, పండ్లుతో శాకాంబరి అలంకారంను నిర్వహించారు. భక్తులు విరాళంగా అందించిన సుమారు తొమ్మిది టన్నుల పలు రకాల కూరగాయలు, కరివేపాకు, పండ్లుతో ఆలయాన్ని, శ్రీమరగదాంభిగా దేవి, దుర్గాదేవి అమ్మవార్లను సరా ్వంగ సుందరంగా అలంకరించారు.



## స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రసాల సమర్పణ

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాయలంలో నిర్వహించిన శాకాంబరి అలంకారం సందర్భంగా దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ ఎ. మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు ప్రధాన ఆలయం నుండి పట్టు వస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా మణికంఠేశ్వరాలయంకు తీసుకు వెళ్ళి సమర్పించారు. ప్రత్యేక అభిషేకాల అనంతరం స్వామి, అమ్మ వార్లకు అలంకరించారు.ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు,స్థానిక సర్పంచ్‌శాంతిసాగర్‌రెడ్డి, అర్చకులు, ఉభయదారులు పాల్గొన్నారు.



## పాము కాటుకు గురై మహిళ మృతి


మృతి చెందిన కుముద(ఫైల్‌ఫోటో)

పాలసముద్రం, జులై 3 ప్రభాతవార్త:
పాలసముద్రం మండలం వెంగళ్రాజుకుప్పం కనికాపురం దళితవాడలో ఆదివారం రాత్రి మహిళ కుముద(30) పాము కాటుకు గురై మృతి చెందింది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కుముదకు పాము కుట్టడంతో ఆమె ఈ విషయంను భర్త రామ్మూర్తికి చెప్పింది, భర్త రామ్మూర్తి ఎదో విషపు కీటకం కొరికి వుంటుందని భావించి ఆమెను చికిత్స నిమిత్తం హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. అయితే మార్గమధ్యలోనే కుముద మృతి చెందిందని వైద్యాధికారులు నిర్ధారించారు. మృతి చెందిన కుముదకు ఇద్దరు సంతానం కలరు.

## శ్రీసాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, జూలై 3 ప్రభాతవార్త: మండలంలోని ఎ.గొల్లపల్లె గ్రామంలో వెలసిన శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ప్రతి ఏటా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు సోమవారం గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో గ్రామస్థులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొని వ్రతాన్ని ఆచరించారు. వీరికి ఆలయ నిర్వహకులు స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. గురుపౌర్ణమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ కిటకిటలాడింది.

## ప్రభుత్వందే కల్తీ మద్యం మరణాల బాధ్యత

### - జిడినెల్లూరు 'దేశం' ఇన్‌ఛార్జీ డాక్టర్ థామస్

పాలసముద్రం, జులై 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో కల్తీ మద్యం మరణాల బాధ్యత ప్రభుత్వం వహించాలని జిడినెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జీ డాక్టర్ థామస్ పేర్కొన్నారు. మండల దేశం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యం సేవించి మృతి చెందేవారి సంఖ్య అధికంగా వుందన్నారు. కార్వేటినగరం మండలం జాండ్లపేట గ్రామంలో మునివేంద్ర అనే యువకుడు ప్రభుత్వ మద్యం దుకాణంలో అమ్ముతున్న నాసిరకం మద్యం సేవించి మృతి చెందాడని ఆరోపించారు. ఈ విషయంపై ఎక్సైజ్ మంత్రిగా విధులు నిర్వహిస్తున్న డిప్యుటీ సిఎం నారాయణస్వామి ఏమి సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. ఎక్సైజ్ మంత్రి నియోజకవర్గంలోనే కల్తీ మద్యం మరణాలు సంభవిస్తుంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా వుంటుందో ఊహించాలని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ డాన్స్ మాస్టర్ రాకేష్ సైతం రాష్ట్రంలో తయారు చేసిన మద్యం సేవించి మృతి చెందారని దీనికి డిప్యుటీ సిఎం నారాయణస్వామి కారణమని ఆరోపించారు. కార్వేటినగరం మండలంలో కల్తీ మద్యం సేవించి మృతి చెందిన మునివేంద్ర కుటుంబానికి డిప్యుటీ సిఎం నారాయణస్వామి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ భీమినేని చిట్టిబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య, ప్రధాన కార్యదర్శి ఆరుళ్‌నాథన్, పార్లమెంటు కార్యదర్శి వాసునాయుడు, కార్వేటినగరం దేశం అధ్యక్షుడు చెంగల్రాయయాదవ్, పాలసముద్రం దేశం ప్రధాన కార్యదర్శి శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో శాస్త్రసోక్తంగా సత్యనారాయణవ్రతం

కాణిపాకం, జూలై 3 ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి ఆలయంలో సోమవారం సత్యనారాయణవ్రతంను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో ఈవ్రతాన్ని నిర్వహించారు. ఆలయ మండపంలో ఈవ్రతాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయంలో ఉదయం అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ మండపంలో వుంచి సత్యనారాయణవ్రతంను నిర్వహించారు. ఈసందర్భంగా వ్రత మహిమల గురించి అర్చకులు భక్తులకు వివరించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

### అర్ధగిరిలో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, జూలై 3 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రతి నెలా ఆలయంలో పౌర్ణమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ఆలయ ఛైర్మన్ పి.సురేంద్రారెడ్డి, ఈఓ వెంకట సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అర్చకులు మండపంలో సుదర్శనహోమం, ఆకుపూజ, ఉత్సవమూర్తులకు అభిషేకం, వడమాలసేవ, మధ్యాహ్నం సహస్రనామార్చన, ఆకుపూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి ప్రాకారోత్సవంను ఘనంగా నిర్వహించారు.

## బీరువాలు పగులగొట్టి చోరీ

సదుం,జూలై3 ప్రభాతవార్త
ఆలయానికి వెళ్లి తిరిగి వచ్చే లోగా ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేసుకువెళ్లిన ఘటన సదుం మండలంలో జరిగింది. ఏఎస్ఐ వందన తెలిపిన మేరకు అమ్మగారిపల్లె గ్రామంలో నివశించే పాపిరెడ్డి భార్య యశోదమ్మ ఆదివారం తమిళనాడులోని అరుణాచలంకు దైవదర్శనానికి వెళ్లింది. అనంతరం సోమవారం ఉదయం ఇంటికి వచ్చింది. ఇంటి వద్దకు వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టబడి ఉన్నాయి. వెంటనే ఇంటిలోకి వెళ్లి చూడగా మూడు బీరువాలు తెరవబడి కనపడ్డాయి. వెంటనే సదుం పోలీసులకు పిర్యాదు చేసింది. అనంతరం చిత్తూరు నుంచి క్లూస్‌టీం వచ్చి వేలిముద్రలు సేకరించింది., మూడు బీరువాలలో కలిపి రూ.70వేల నగదు, జత గాజులు, రెండు జతల కమ్మలు కలిపి మొత్తం 24 గ్రాముల బంగారు చోరీకి గురయినట్లు తెలిపింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వందన తెలిపారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

సదుం,జూలై3ప్రభాతవార్త
స్థానిక గాందీరోడ్డులోని శ్రీసాయి మందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం సాయిబాబా విగ్రహానికి పాలాభిసేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల హారతులతో పూజలు జరిపించారు. ఈసందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలు, వివిధరకాల పూలతో అలంకరించారు. భక్తులు బాబా భజనలు చేశారు. ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ నాగబూషణరెడ్డి, కమిటీ సభ్యులు మునస్వామి, శంకరయ్య,కరంటు ధనశేఖర,ఉల్లి భాస్కరతదితరులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగించారు. అదేవిధంగా మొరవపల్లె పంచాయతీ బురకాయలబండలో శ్రీశ్రీశ్రీగంగా బ్రాహ్మనీ ఇరూపాక్షమ్మ దేవాలయం వద్ద గంగజాతర ఆదివారం నాటికి ముగిసింది. తెల్లవారు జామున భక్తులు అగ్ని గుండ ప్రవేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

## గోపుర నిర్మాణానికి పూజా కార్యక్రమాలు

యర్రావారిపాలెం,జూలై3ప్రభాతవార్త
మండలంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన తలకోనలో వెలసిన శ్రీసిద్దేశ్వరస్వామి వారి ఆలయంలో కొత్తగా అమ్మవారికి బాలాలయ నిర్మానం కోసం సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భూమి పూజ చేశారు. తలకోన ఆలయ దేవస్థానం చైర్మెన్ భూమిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి తన సొంత నిధులతో ఈకార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం వివిద రకాల హోమాలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మెన్‌తో పాటు పాలకమండలి సభ్యులు నాగిరెడ్డి, జయంత్ మధుసూధనశెట్టి,రాజేశ్వరి,గీత, సురేష్,మంజుల,శివ ప్రసన్న శర్మ,కార్యనిర్వహనాధికారి జయకుమార్ తదితరులు

## ద్వారకామాయిని తలపించిన చౌడేపల్లి

### -వేడుకగాగురుపౌర్ణమి



చౌడేపల్లి, జూలై 3 ప్రభాతవార్త
స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో సోమవారం నిర్వహించిన పౌర్ణమి వేడుకలు మహారాష్ట్రలోని ద్వారకామాయి(షిర్డీ)ని తలపించాయి. ఉదయాన్నే కాకడ హారతితో మొదలై రాత్రి శేజ హారతి వరకు ఆలయంలో భక్తులు కిక్కిరిసి పోయారు. భక్తులు ఇళ్ళ నుంచి తెచ్చుకొన్న పాలతో బాబాను అభిషేకించిన తీరు అందరినీ మైమరిపించింది. వెండి సింహాసనంతో అలంకరణ జరిగిన తర్వాత ఆయన భక్తులు పాదాలను తాకి తన్మయత్వాన్ని పొందారు. బోయకొండ మాజీ ఛేర్మన్, పురాతన దేవాలయాల పునర్నిర్మాణదాత, సాయిబాబా విగ్రహదాత ఎస్కే రమణారెడ్డి ఆధ్వర్ యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. తేదేపా నియోజకవర్గ నాయకుడు నూతనకాల్వ శ్రీనాథరెడ్డి, జల్లి మనోహర్‌లతోపాటు భక్తులు, షిర్డీసాయిబాబా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.



## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

కుప్పం, జూలై 3 ప్రభాతవార్త
గురుపౌర్ణమి వేడుకలను కుప్పంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేట జెపి రోడ్, మోడల్ కాలనీ, హెచ్‌పి రోడ్‌లలో ఉన్న శ్రీషిర్డీసాయిబాబా ఆలయాల్లో ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర వ్రహించారు. బాబాకు హారతులు ఇచ్చారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు.

## పిసిసి చీఫ్ రుద్రరాజును కలసిన కేశవరాజు

కుప్పం, జూలై 3 ప్రభాతవార్త
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజును చిత్తూరు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవరాజు సోమవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి యువజన విభాగం సమావేశం అనంతరం కేశవరాజు పిసిసి చీఫ్‌ను కలిశారు. ఈసందర్భంగా ఆయన కుప్పంలో రాజకీయ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రజాసమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

### - ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

గుడుపల్లె, జూలై 3 ప్రభాతవార్త
ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. సోమవారం ఎంపిపి వరలక్ష్మి గోపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు సకాలంలో స్పందిం చి పరిష్కరించాలన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన లబ్దిదారులకు పథకాలు అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలపై అధికారులు తక్షణం స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో జడ్పీటిసి కృష్ణమూర్తి, ఎంపిడిఒ, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన రామచంద్రయాదవ్



వి.కోట, జూలై 3 ప్రభాతవార్త
ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్రయాదవ్ సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా వి.కోటలోని షిర్డీసాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ కళ్యాణానికి జగద్గురువుల బోధనలు ఆచరించడం అవసరమన్నారు. అంతకుముందు ఆలయంలో సకల దేవతల హోమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బుల్లెట్ నాయుడు, సినీపిక్స్ బాలాజీ, హరి, నాగరాజు, శ్రీనివాసులు, బాలు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తెదేపా సీనియర్ నేత మృతి.. మాజీ మంత్రి అమర్ నివాళులు

వి.కోట, జూలై 3 ప్రభాతవార్త
వి.కోట మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నారాయణ (54) మృతి చెందారు. వారం క్రితం ఆయనకు గుండెపోటు రాగా కుప్పం పిఇఎస్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, తెదేపా నేతలు నారాయణ మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి ధైర్యం చెప్పారు.

## పరమహంస యోగానందలో అక్షరాభ్యాసన.. పాదపూజ



శాంతిపురం, జూలై 3 ప్రభాతవార్త
స్థానిక పరమహంస యోగానంద విద్యాలయలో గురుపూర్ణిమ సందర్భంగా సోమవారం పిల్లలకు అక్షరాభ్యాసన, పాదపూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు గురువుల యొక్క ప్రాధాన్యత వివరించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యుడు చక్రపాణిరెడ్డి, ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్, నారాయణశెట్టి, చంద్రశేఖర్, గణపతి శాస్త్రి, కోదండప్ప, పురోహితులు వెంకటసుబ్బయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్పైపై చర్యల కోసం రిలే నిరాహారదీక్షలు చేపడతాం



కుప్పంరూరల్, జూలై 3 ప్రభాతవార్త
దళిత మాజీ సర్పంచ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించిన రామకుప్పం ఎస్సైపై చర్యలు చేపట్టేంతవరకు బుధవారం నుంచి కుప్పంలో రిలే నిరాహార దీక్షలు చేపడ్తామని వివిధ రాజకీయపార్టీలు, దళిత నేతలు ప్రకటించారు. సోమవారం కుప్పం ఎన్జీఓ హోంలో వారు సమావేశమయ్యారు. ఎస్సైపై అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో పాటు సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, దళిత, గిరిజన నేతలు డా॥ వెంకటేష్, రాజ్‌కుమార్, పిజి సెల్వం, రవినాయక్, దేవరాజ్, జయశంకర్,ప్రకాష్,రాజ్‌కుమార్, నవీన్,బాలు, రవీంద్ర, జనసేన నరేష్, బిజెపి రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### - వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



వెంకటగిరి, జులై 3, ప్రభాతవార్త:
సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి మండలంలోని దాచెరువు, చిలకపాడు గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న సురక్ష క్యాంపులలో సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. అర్హత ఉండి అందవలసిన సంక్షేమ పథకాలను కూడా జగనన్న సురక్ష క్యాంపుల్లో నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. రోడ్లు వేయించాలని, వీధిలైట్లు కావాలని, సైడ్ కాలువలు అనేక సమస్యలను రామ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన స్థానికులకు చెప్పారు. హారతులు పట్టి ఆయనకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మీ, నాయకులు హరికృష్ణ, కోటేశ్వరరావు, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాకాడు వైకాపా నేతలతో నేదురుమల్లి భేటీ

వాకాడు, జులై 3, ప్రభాతవార్త



మండల కేంద్రమైన వాకాడులోని సోమవారం నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి నివాస గృహంలో వాకాడు మండలానికి చెందిన పలు నాయకులతో భేటీ అయ్యారు. పక్కా గృహాలు, స్వర్ణముఖి బ్యారేజీకి జలాలు తదితర సమస్యలపై వారితో చర్చించారు. వాకాడు మండల కోడివాక గ్రామంలోని ఇటీవల ఏఎంసి డైరెక్టర్ కోడివాక జనార్ధన్ రెడ్డి సోదరుడు అశోక్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకుని రామ్ కుమార్ రెడ్డి కోడివాక గ్రామానికి వెళ్లి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వాకాడులోని గురు పౌర్ణమి సందర్భంగా సాయి బాబాను రామ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయన వెంట వాకాడు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి దువ్వూరు మధుసూధన్ రెడ్డి, జడ్పిటిసి రామకృష్ణ, వైస్ ఎంపిపి వాటంగారి వెంకట రమణయ్య, ఎంపిటిసి కృష్ణారెడ్డి, సర్పంచులు మధురెడ్డి, మల్లాపు నాగరాజు, మాజీ వైస్, మాజీ సర్పంచి వెంకటాద్రి, కోట చిట్టమూరు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అండగుండలలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

తడ, జులై 3 ప్రభాతవార్త



తడ మండలం అండగుండలలోని సాయిబాబా ఆలయంలోనూ సోమవారం భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. నిర్వాహకులు పాలాభిషేకాలతో స్వామి అభిషేకాలలో పాల్గొన్నారు. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సమీపంలోని వరదయ్యపాలెం మండలం నుంచి కూడా ఈ ఆలయానికి జనం ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారు. సోమవారం పలు చోట్ల భక్తులకు అన్నదానం కూడా విశేషంగా జరిపారు. సాయంత్రం మళ్లీ అర్చనలు, అభిషేకాలు కొనసాగాయి.

## కోటలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

కోట, జులై 3 ప్రభాతవార్త
మండల కేంద్రమైన కోటలో సోమవారం సాయిబాబా మందిరంలో ధర్మకర్త సారంగం విజయభాస్కర్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. సుప్రభాత సేవ, కాకడ హారతి, పాలాభిషేకం, అన్నదానం, సంధ్యా హారతి, సత్సంగం, భజన, పల్లకీసేవ, సామూహిక హారతి, ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

వెంకటగిరి, జులై 3, ప్రభాతవార్త: పట్టణంలోని శిరిడి సాయిబాబా మందిరాల్లో ఘనంగా గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. సాయిబాబా మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చి పూజలు చేశారు. తూర్పు వీధిలోని సాయిబాబా మందిరంలో బాబాకు ప్రత్యేక అలంకరణ చేశారు. కుమ్మరకుంట వద్ద ఉన్న సాయిబాబా ఆశ్రమంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ప్రతి సంవత్సరం గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో చేస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు చెంచుకృష్ణయ్య తెలిపారు.
వెంకటగిరి 01: సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## లోకేష్ దాతృత్వంతో దివ్యాంగుడికి ట్రైసైకిల్ పంపిణీ



కోట, జులై 3 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గత నెల 28వ తేదీన కోట మండలం వంజివాకలో పాదయాత్ర సందర్భంగా ఆ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన శ్రీనివాసులు తనకు ట్రైసైకిల్ లేక ఇబ్బందులు పడుతున్నానని తెలియజేశాడు. దీంతో స్పందించిన లోకేష్ వెంటనే ఆ దివ్యాంగుడికి ట్రైసైకిల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ చొరవ తీసుకొని శ్రీనివాసులుకు ట్రైసైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి పాదర్తి కోటేశ్వరరెడ్డి, తిరుపతి పార్లమెంటు మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె జలీల్ అహ్మద్, పార్లమెంటు నియోజకవర్గం బీసీ సభ్యులు కె.రమేష్, వెంకన్నపాలెం సర్పంచ్ కె.మధుయాదవ్ తదితరులు ఉన్నారు.

## ఇరకం ముద్దుకృష్ణ మొదలియార్‌కి సతీవియోగం


ముత్తు రాజేశ్వరమ్మ (ఫైల్‌ఫోటో)

తడ, జులై 3 ప్రభాతవార్త
తడ మండలం ఇరకం దీవిలో మూడు దశాబ్దాల పాటు సర్పంచ్‌గా కొనసాగిన సూళ్లూరుపేట మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత ఎం.ముద్దుకృష్ణ మొదలియార్‌కి సతీవియోగం కలిగింది. సోమవారం మొదలియార్ సతీమణి ఎం.రాజేశ్వరమ్మ చికిత్స పొందుతూ మరణించారు. మంగళవారం మధ్యాహ్నం సూళ్లూరుపేటలోని బాపూజీ కాలనీలో ఉన్న వారి స్వగృహం నుంచి అంతిమయాత్ర బయలుదేరుతుందని మొదలియార్ కుమారులు సురేష్‌కుమార్, సెంథిల్‌కుమార్ తెలిపారు. సోమవారం పలువురు రాజకీయాలకు అతీతంగా మొదలియార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పాత పోలీసు క్వార్టర్స్ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులు



కోట, జులై 3 ప్రభాతవార్త
మేజర్ పంచాయతీ కోటలో అనేక సంవత్సరాల నుంచి పాత పోలీసు క్వార్టర్స్ స్థలం ముళ్ల పొదలతో మురికికూపంగా తయారైంది. ఇటీవల ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఆక్రమణల తొలగింపు నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. పాత హాస్పిటల్ ప్రాంతం నుంచి సిమెంటు రోడ్డును దాదరాయగుంట వరకు వేసే క్రమంలో మార్గం మధ్యలో ముళ్ల పొదలతో నిండి ఉండటంతో జెసిబి సహాయంతో తొలగిస్తున్నారు. సోమవారం సిఐ హరికృష్ణ ఈ పనులను పరిశీలించారు.

## అభయ శంకరాలయంలో ప్రత్యేక పూజలు

సూళ్లూరుపేట, జులై 3 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలోని హనుమాన్‌వీధిలో వెలసి ఉన్న అభయ శంకర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి పుష్పాలం కారం ప్రత్యేకంగా చేసి రుద్రాభిషేకం చేశారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన చేపట్టారు. కార్యక్రమం ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో జరిగింది.

## సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు

నాయుడుపేట, జులై 3 ప్రభాతవార్త
నాయుడుపేట పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. సోమవారం సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం నుంచి కాగడ హారతి, అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద సాయి సహస్రనామ పూజలు నిర్వహించారు. అదేవిధంగా అగ్రహారపేటలో ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలోని గురుపౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు



వాకాడు, జులై 3, ప్రభాతవార్త
వాకాడులోని తుమ్మలకుంట సమీపంలో ఉన్న శ్రీ సాయి బాబా మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుష్పాలతో అలంకరించి సాయినాధునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టారు. సాయి నాధుని దర్శించుకున్న వారిలో రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో పాటు వాకాడు పట్టణం గ్రామంలోని నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా మహిళలు ప్రత్యేక పూజలు చేపట్టారు. వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం కమిటీ నిర్వహించారు.

## శ్రీదత్తాత్రేయ స్వామికి పాలాభిషేకం



సూళ్లూరుపేట, జూలై 3 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలోని కస్వారెడ్డిపాలెంలో గల షిరిడీ సాయి మందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథునికి ప్రత్యేక అభిషేకాలు చేసి స్వర్ణ ప్రాకార మండపంలో కొలువైన సాయిబాబాకు స్వర్ణ కిరీట ధారణ ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అనంతరం 108 స్వర్ణ పుష్పాలతో అష్టోత్తర శతనామ పూజలు చేశారు. గురుచరిత్ర పారాయణం చేసి 108 లీటర్ల పాలతో గురు దత్తాత్రేయ స్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ఎంపి భాస్కర్‌బాబు దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## రోటరీ అధ్యక్షుని దశరధరెడ్డి ప్రమాణస్వీకారం



సూళ్లూరుపేట, జూలై 2 ప్రభాతవార్త
సూళ్లూరుపేట రోటరీ క్లబ్ నూతన అధ్యక్షునిగా అట్రంబాకం దశరధరెడ్డి సోమవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు కార్యదర్శిగా ఎం.వినయ్‌సాగర్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ అలవల వారి కంటి ఆసుపత్రి పైభాగాన నూతనంగా నిర్మించిన పాల్‌హారిస్ రోటరీ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమాన్ని రోటరీ మాజీ గవర్నర్ డి.భరత్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా జరిపించారు. రొటేరియన్ మునిగిరీష్, బి.శ్యామసుందరరావు తదితరులు ముఖ్యులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్‌కు చెందిన తిరుమూరు సుధాకర్‌రెడ్డి, వేనాటి ధనంజయరెడ్డి, డాక్టర్ సాయిబాబా, తన్నీరు శేషగిరిరావు, నాదెండ్ల శాంతకుమారి, సుంకర ప్రతిమ, వి.శివకుమార్‌రెడ్డి, పి.ఆదినారాయణరెడ్డి, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

సూళ్లూరుపేట, జూలై 3 ప్రభాతవార్త
రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటే పోరాటాల ద్వారానే సాధ్యపడుతుందని తిరుపతి జిల్లా ఎపిటిఎఫ్ అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. సోమవారం సూళ్లూరుపేటలో నిర్వహించిన ఎపిటిఎఫ్ ప్రాంతీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి ఉద్యమాలతో ప్రభుత్వం ద్వారా అందాల్సిన రాయితీలు, సమస్యల పట్ల పోరాటాలు చేయాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామన్నారు. అందరూ ఐక్యంగా ఉంటే సమస్యలను సాధించుకోవడం కష్టం కాదని మురళీకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు బాలసుబ్రహ్మణ్యం, నరసింహారావు, గోపీనాథ్, ఉస్మాన్‌బాషా, ఎపిటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్ల బిజెపి పాలన అద్భుతం



కోట, జులై 3 ప్రభాతవార్త
తొమ్మిదేళ్ల బిజెపి పాలన అద్భుతమని కోట మండల బిజెపి అధ్యక్షుడు సారంగం రమేష్‌బాబు చెప్పారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్యాస్ స్టౌ రిపేర్, కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్ర మాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. మండలంలో ఎవరైనా మహిళలు కుట్టుమిషన్లు నేర్చుకోవాలనుకుంటే ప్రత్యేకంగా 60 రోజులు శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. శిక్షణలో పేర్లు నమోదుకు 9949824363 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు. తొమ్మిదేళ్లలో అవినీతి లేకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, ఇంతియాజ్, యువమోర్చా అధ్యక్షుడు పరశురాంసాయి, మహిళా నాయకురాలు లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలకు సిద్ధంగా ఉండండి : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, జూలై 3 ప్రభాతవార్త : స్వచ్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలకు సిద్ధం కావాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సాయంత్రం స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలపై ఇంజినీరింగ్, ఆరోగ్య విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ సర్వేక్షన్ పోటీలకు చేయాల్సిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా త్వరలోనే కొన్ని బృందాలు తిరుపతి నగరాన్ని సందర్శిస్తారన్నారు. నగర పాలక సంస్థ ప్రజలకు చైతన్యం చేయడంతో బాటు సిబ్బంది కృషితో నగరాన్ని క్లీన్ సిటీగా సిద్ధం చేయాలన్నారు. స్వచ్ సర్వేక్షన్ బృందం అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానం ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. నగరంలోని పలు చోట్ల గోడలకు అందమైన చిత్రాలు వేయించాలన్నారు. అలాగే వాటర్ బాడీస్ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నగరంలోని అన్ని కూడళ్ళు సుందరీకరించాలన్నారు. అన్ని డివైడర్ల మధ్యలో రంగురంగుల మొక్కలు నాటి పెయింటింగ్స్ చేయించా లన్నారు. ప్రజా మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అన్ని డ్రైనేజీ కాలువలు శుభ్రంగా చేయించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కట్టిడికి కృషి చేయాలన్నారు. అలాగే దుకాణాల్లో ఎక్కడా కూడా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతిని క్లీన్ సిటీగా ఉంచేందుకు సహకరించాలని, మీ ఇండ్ల వద్దకే వస్తున్న శానిటరీ వాహనాలకు, సిబ్బందికి తడి పొడి చెత్తను విడి విడిగా అందించి నగర శుభ్రతకు సహకరించాలన్నారు. తద్వారా స్వచ్ సర్వేక్షణలో తిరుపతి నగరాన్ని ముందు స్థానంలో నిలిపేందుకు భాగస్వాములు కావాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డిఈలు విజయ కుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సంజీవ్ కుమార్, గోమతి, మహేష్, నరేంద్ర, శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డికి సన్మానం



తిరుపతిటౌన్, జూలై 3 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి నూతలపాటి అమర్నాథ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం ఆయన స్వగృహంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దశరథ వాసు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా దశరథ్‌వాసు మాట్లాడుతూ ఆయన మంత్రిగా ఎంతో మంది ప్రజలకు సేవలు చేశారని, రాబోవు ఎన్నికల్లో మరోసారి టిడిపి ఎమ్మెల్యేగా గెపొందతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్, కావనూరు మాజీ ఎంపీటీసి శ్రీవల్లి జగన్, శ్రీరామాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు కాటయ్య, దేవ ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు



నగరి, జూలై 2: మున్సిపల్, మండల పరిధిలోని సాయినాథుని ఆలయాల్లో గురుపౌర్ణమి ఉత్సవాలు సోమవారం నేత్రపర్వంగా జరిగాయి. బేరివీధిలోని షిరిడీ సత్యసాయి ఆలయంలో మహా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఓం కారం కాగడ హారతిచే బాబా మేల్కొలుపు సేవ చేశారు. హారతి పూజల్లో పలువురు భక్తులు పాల్గొని సాయినాథుని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ షిరిడీ సాయిబాబా విగ్రహానికి భక్తులు స్వహస్తములతో పాలాభిషేకం చేశారు. అభిషేకం చేసిన పాలను భక్తులు ప్రసాదంగా ఇళ్ళకు తీసుకొచ్చారు. పాలాభిషేకం అనంతరం సాయి సత్యవ్రతం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయి భజన మండలి సభ్యులు మురళీధర్, లీలావతమ్మ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పట్టణ పరిధి రాజీవ్‌నగర్ గుట్టపై నిర్మించిన షిరిడీ సాయి ఆలయం పుష్పాలంకరణతో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో తయారైంది. ఉదయం కాగడ హారతితో గురు పౌర్ణమి పూజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబాకు పాలు, పన్నీరు, పంచామృత, చందనా భిషేకాలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో రుద్రాక్ష, చందన, ముత్యపు దండలతోను వెండి కిరీటంతోను అలంకరించారు. పలువురు భక్తులు ఈ పూజల్లో పాల్గొని సాయినాథుని దర్శించుకు న్నారు. పూజల అనంతరం పల్లకిసేవ నిర్వహించగా భక్తులు పాల్గొని సాయిభజనలు చేశారు. కీళపట్టు చంద్రమౌళీశ్వర ఆలయంలో గురుపౌర్ణమిను పురస్కరించుకుని దక్షిణామూర్తి, షిరిడీ సాయి, కంచి మహా పెరియార్, జయేంద్ర సరస్వతి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయలంలో అన్నదానం చేశారు. అధిక సంఖ్యలోభక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## పేద విద్యార్థులకు యూనిఫారాలు,స్టడీ మెటిరియల్



ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్)జూలై 3 ప్రభాతవార్త : ఏర్పేడు మండలం బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులకు యూనిఫారాలు, స్టడీ మెటిరియల్ అందించి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం పాఠశాలలో పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.సుబ్రమణ్యం పేద విద్యార్థుల పట్ల తన ధాతృత్వాన్ని ప్రదర్శించారు.ప్రభుత్వ బడుల్లో సకల సదుపాయాలు కల్పించారని అయితే కొందరు డ్రాపౌట్స్‌గా మారటం ఆందోళన కల్గిస్తుందన్నారు.అలా బడికి నిలిచిపోతున్న చిన్నారులను ఆకట్టుకొని బడిలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని భావించారు. దాంతో ఓ ప్రయోగంగా యూనిపారాలు, స్టడీ మెటిరియల్‌ను అందించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలను తమకు ఎంతో తృప్తిని ఇచ్చింద న్నారు. అంతేకాక పిల్లల్లో ఉత్సాహాన్ని కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు సురేష్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## తొట్టంబేడు రెండవ విద్యాశాఖ అధికారిగా భాస్కర్



తొట్టంబేడు, జూలై 3 ప్రభాతవార్త : తొట్టంబేడు విద్యాశాఖ రెండవ విద్యాశాఖ అధికారిగా డి.భాస్కర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన మండలంలోని గొట్టిపూడి, చియ్యవరం, కొణతనేరి పాఠశాలల్లో పనిచేయడమే కాకుండా పెద్దకన్నలి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సుమారు 11సంవత్సరాలుగా గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేసి కడప జిల్లాకు బదిలీ అయ్యారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన కడపజిల్లా నుంచి తిరిగి సొంత జిల్లా తొట్టంబేడు మండల రెండవ విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## యోగా గురువుకు సత్కారం

శ్రీకాళహస్తి, జూలై 3 ప్రభాతవార్త : గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శుకబ్రహ్మాశ్రమంలోని యోగా శిక్షణ శిబిరంలో యోగా గురువు సి.మార్కండేయులును యోగా విద్యార్థినీ విద్యార్థులు, పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాతో సత్కరించి పాదాభివందనాలు చేశారు. ఈసందర్భంగా యోగా విద్యార్థులు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా ఎన్నో వందల మందికి ప్రతి నిత్యం ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్న గురువుకు గురు పౌర్ణమి సందర్భంగా ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు.కార్యక్రమంలో పలువురు యోగా విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన



శ్రీకాళహస్తి, జూలై 3 ప్రభాతవార్త బిజెపి నాయకులు పట్టణంలోని రెండు మూడు వార్డులకు సంబందించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా పౌష్టికాహారం అందేలా ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న చర్యల మూలంగా చిన్నారులు పౌష్టికాహార లోపాలను అధికమిస్తున్నారని పట్టణ బిజెపి అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని భాస్కరపేట, సజ్జవారితోట పరిధిలోని అంగనవాడీ కేంద్రాన్ని పట్టణ బిజెపి అధ్యక్షులు ఆధ్వర్యంలో నాయకులతో కలసి సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులను పలకరించి వారితో కలసి ధ్యానం చేశారు. అంగన్‌వాడీ టీచర్లను కేంద్రప్రభుత్వం సాయంతో అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకుని సక్రమంగా అందున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. పట్టణ బిజెపి అధ్యక్షుడు గరికపాటిరమేష్‌బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించి, ప్రతి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా అంగన్‌వాడీ కేంద్రాల్లో సమిష్టి ఆహార పథకాన్ని అమలు చేస్తూన్నారని నేడు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్నా వెంకటేశ్వర్లు, కుందేటిగోపాల్, ఎల్.గోపాల్, అంగన్‌వాడీ టీచర్లురోజా రమణి,ప్రమీల,వర్కర్లు జ్యోతిలు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన వార్షికోత్సవం



ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),జూలై 3 ప్రభాతవార్త : సమాజంలో రోజు రోజుకు చితికి పోతున్న బతుకుల్లో చైతన్యం నింపటం ధర్మాన్ని రక్షించటమే ఆశ్రమాల లక్ష్యం అని ధార్మికతను పెంపొందించి జనంలో భక్తి భావంతో మోక్షసాధనకు అవకాశం కల్పించుటకు చైతన్యవంతుల్ని చేయటానికే ధార్మిక సభలు నిర్వహిస్తున్నామని సోమవారం మండలంలోని బండారుపల్లి శ్రీకృష్ణాశ్రమం 44వ వార్షికోత్సవం ముగింపు సభలో వక్తలు వివరించారు. శివానందస్వామి, స్వస్వరూపానందస్వామి, కామకృష్ణానందస్వామి, సర్వాత్మనందస్వామి, కేశవానంద స్వామిలు ముగింపు సభకు అతిథులుగా వచ్చారు. వారు మాట్లాడుతూ నేడు సమాజంలో మానవ జన్మ రహస్యాన్ని తెలుసుకోలేక జీవుడు పరుగులు తీస్తున్నాడన్నారు. ఒక్క సారి ఈ శరీరం అశాశ్వతం ఆత్మఒక్కటే శాశ్వతమనే జీవిత రహస్యాన్ని తెలుసుకోవాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు.

**పూర్ణాహుతితో సభలు ముగింపు:**

కృష్ణాశ్రమంలో మూడు రోజుల పాటు నిర్వహించిన 44వ వార్షికోత్సవం సోమవారం పూర్ణాహుతితో ముగిసింది.ఈ సందర్భంగా ఆశ్రమంలో బారీ ఎత్తున హోమాలు ఏర్పాటు చేసారు. వివిధ మతాధిపతులు హాజరు కాగా పూర్ణాహుతి భక్తి శ్రద్దలతో ముగిసాయి. కాగా ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు హాజరు కాగా వారికి సహాపంక్తి భోజనాలు నిర్వహించారు.

## అక్రమంగా తోడుతున్న ఇసుక అక్రమాలను అరికట్టాలి



నగరి, జూలై 2 ప్రభాతవార్త: దళితుల కేటాయించిన శ్మశానాలను వదలని ఇసుక మాఫియా అరికట్టండని సీపీఐ పార్టీ డిమాండ్ చేశారు. కనీసం స్పందించని నగరిలో ఉన్న రెవెన్యూ,పోలీసు యంత్రాంగం ఇసుక తీసేసి కుశస్థలీనదిని ఎడారిగా మార్చిన వైనం భవిష్యత్‌లో నగరి ప్రజలకు నీటి కొరత ఏర్పడుతుందని నగరి ఆర్డీవోకార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నగరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కోదండయ్య, పట్టణ కార్యదర్శి వేలన్‌బాషాలు మాట్లాడుతూ గత కొంత కాలంగా నగరి కుశస్థలీనదిలో ఇసుక దోపిడీ తీవ్రంగా జరుగుతుందని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో నగరిరెవెన్యూ, ఆర్డీవోకార్యాలయం, పోలీసు యంత్రాంగానికి డీఎస్పీకి అనేక సందర్భాల్లో ధర్నాలు చేసి వినతిపత్రాలు ఇచ్చినా కనీసం అధికారులు చీమకుట్టినట్టు కూడా లేదని వాపోయారు. సీపీఐ ఆధ్వర్యంలో రెండు రోజులు ముందు పోరాటం చేసిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా కుశస్థలీనదిలో విచ్చలవిడిగా ఇసుక తోడేయడం వలన గ్రౌండ్ లెవెల్‌లో నీటిమట్టం తగ్గి భవిష్యత్‌లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. తెరణి దళితుల కేటాయించిన శ్మశానాల్లో కూడా ఇసుక తోడేయడం, రైతు పొలాలు దగ్గర ఇసుక తోడడం, ఎన్ని జరుగుతున్నా నగరిలో అధికారులు చోద్యం చూస్తున్నారని వాపోయారు. దీనిపై సీపీఐ పార్టీ అనేక పోరాటాలు చేసినా కనీసం అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అని, అధికారులు ప్రజల కోసం పని చేస్తున్నారా... కొంత మంది అధికారపక్షం వారికి పని చేస్తున్నారా... అనుమానం కలుగుతుందన్నారు. కానీ అది అధికార పక్షానికి సంబంధించిన వైసీపీ నాయకులు మాత్రం ఇసుక తోడేయడం జరుగుతా ఉందని, వారిని నగరిలో ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని, ఎప్పటికైనా నగరిలో ఉదయం 5 గంటల నుంచి ట్రాక్టర్లతో ఇసుక అంతా ధైర్యంగా తెస్తున్నారంటే అధికారుల అండతోనే జరుగుతుందన్నారు. ఆర్డీవో ఇప్పటికైనా స్పందించి సుక అక్రమాలను అరికట్టాలని వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక అరికట్టకపోతే భవిష్యత్‌లోపెద్ద ఎత్తున సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని అధికారులకు తెలియపరచారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వేలన్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బాషా, సీపీఐ పార్టీ నాయకులు శేఖర్, గోవిందస్వామి, నాయకులు ఏసుపాదం, కృష్ణయ్య, రాజేంద్ర, మురళి, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతిరూరల్ మండల విద్యాధికారిగా దేవరాజులరెడ్డి



తిరుపతిరూరల్, జూలై 3 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం విద్యాధికారిగా దేవరాజులరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దేవరాజులరెడ్డి పాకాల హైస్కూల్‌లో ప్రధాన ఉపాధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకే తిరుపతిరూరల్ మండల విద్యాధికారిగా నియమితులైనారు. తిరుపతిరూరల్ మండలంలో జరుగుతున్న నాడు-నేడు పనులపై ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నారు. సర్కార్ నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందే సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థికి అందించటానికి కృషి చేస్తామని తెలిపారు. తిరుపతి రూరల్ మండలం ప్రభుత్వ పాఠశాలలో ఆవిష్కృతమైన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఇఓ దేవరాజులరెడ్డి తెలిపారు.

## జాతీయ సాహస పురస్కారం కొరకు దరఖాస్తులు

తిరుపతి (క్రీడ), జూలై 3 ప్రభాతవార్త : భారత ప్రభుత్వం, కమిషనర్ యువజన సర్వీసుల శాఖ, మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సూచనలు మేరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి టెంన్జింగ్ నార్గే జాతీయ సాహస పురస్కారం కొరకు నామినేషన్‌లు కోరుతున్నట్లు సెట్విన్ సిఈఓ మురళీకృష్ణ తెలిపారు. దీనికి అభ్యర్థి 2020, 2021, 2022 సంవత్సరంలో భూమి మీద, నీటి మీద, గాలి నందు సాహస కృత్యములు చేసిన వారు, జీవిత కాలంలో ఏదేని సాహస కృత్యముల నందు ప్రతిభ సాధించిన వారు అర్హత కల్గి ఉంటారు. అలాంటి వారు హెచ్‌టిటిపిఎస్://అవార్డ్స్.జీఓవి.ఇన్ పోర్టల్ నందు తమ వివరాలను పొందుపరచి దరఖాస్తును ఈ నెల 6వ తేది సాయంత్రం ఐదు గంటలలోపు సిఇఓ సెట్విన్ కార్యాలయం, అలిపిరి రోడ్డు, బిఎస్ఎన్ఎల్ కార్యాలయంకు ఎదురుగా తిరుపతి వారికి సమర్పించాలని కోరారు. తగు అర్హతలు కలిగిన అభ్యర్థి యొక్క దరఖాస్తు తదుపరి చర్యకై జిల్లా కలెక్టర్, తిరుపతి వారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వారికి పంపడం జరుగుతుందన్నారు. ఏదైనా సందేహాలు ఉన్నచో 0877-2286921ను సంప్రదించి నివృతి పరుచుకోవచ్చునని సెట్విన్ సిఇఓ మురళీకృష్ణ తెలిపారు.

## విశ్వం స్కూల్‌కు నేషనల్ ఐకాన్ ఇన్స్టిట్యూట్ అవార్డు 2023

### అవార్డు ప్రధానం చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి



తిరుపతి (క్రీడా), జూలై 3 ప్రభాతవార్త : జాతీయ స్థాయిలో తిరుపతి విశ్వం విద్యా సంస్థలకు ఐకాన్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డును పీఏపీఆర్ సంస్థ ప్రకటించింది. ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్‌రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా పీఏపీఆర్ గ్రూప్ ప్రతినిధులు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గత 33 సంవత్సరాలుగా తిరుపతి విశ్వం విద్యా సంస్థలు స్కూల్ సిలబస్‌తో పాటు సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను, మార్కులు, ర్యాంకులను విశ్వం సాధిస్తునందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలియచేసారు. ముఖ్యంగా 2023 సైనిక్ ఫలితాల్లో 42 సీట్లు సాధించి రికార్డు సృష్టించారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వేస్తూ విద్యయే ప్రథమ ధ్యేయంగా బోధిస్తూ ఇంతటి ఘన విజయాలు సాధిస్తునందకు ఈ అవార్డును ప్రధానం చేసే అభినందించారు.

## వైఎస్ఆర్ భీమా క్లైమ్ ధ్రువ పత్రాలు సమర్పించాలి: కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త : వైఎస్ఆర్ బీమా క్లైమ్ కొరకు అవసరమయ్యే ధ్రువపత్రాలను సకాలంలో నిర్దేశిత గడువులోపు సంబంధిత బీమా సంస్థకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ బీమా క్లైమ్‌లపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ బీమా క్లైమ్‌లపై జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఇంచార్జి అధికారి సుశీల దేవి, డిఎల్డిఓ ఆది శేషారెడ్డి, డిసిహెచ్ఎస్ అధికారిణి మణి తదితర సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ మరణించిన వైఎస్ఆర్ బీమా పాలసీదారుకు సంబంధించిన క్లైమ్ ధ్రువ పత్రాలు సకాలంలో నిర్దేశిత గడువులోగా గ్రామ వార్డు, సచివాలయం సంక్షేమ సహాయకులు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని, డిఆర్డిఓ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రమాధ బీమా క్లైమ్ కొరకు సమర్పించే ఎఫ్ఐఆర్, ఫోస్ట్ మార్టం రిపోర్ట్ తదితర నివేదికలు సకాలంలో నిర్ధేశిత గడువులోపు సదరు బీమా సంస్థకు పూర్తి స్థాయిలో అందించేలా ఉండాలని తెలిపారు.

## కలెక్టర్‌కు ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి

తిరుపతి కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త : ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనారిటి సంక్షేమ హాస్టల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని అలాగే గిరిజన గురుకుల సంక్షేమ వసతి గృహాలలో నిత్యావసర సరుకులను, కూరగాయలను టెండర్ ద్వారా సంక్షేమ హాస్టల్‌కి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా టీఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు కె. అక్కులప్ప నాయక్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో ఉండే సంక్షేమ వసతి గృహాలలో కూరగాయలు నిత్యవసర సరుకులు జిసిసి ద్వారా గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ద్వారా కొనుగోలు చేసి హాస్టల్‌కు నాణ్యమైన భోజనం పెట్టాలని కొందరు హెచ్‌డబ్ల్యూఓలు టెండర్ల ద్వారా కొనుగోలు చేయకుండా వారి బంధువుల పేరు మీద వారి కుటుంబాల పేర్లు మీద బిల్లులు చేసుకోవడం జరుగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అన్ని సంక్షేమ శక్తి గృహాలకి ప్రభుత్వం ద్వారా టెండర్లు పిలిచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్ప నాయక్, జిల్లా అధ్యక్షుడు ఎం.మహేందర్ నాయక్, ఎస్విబి నరేష్ నాయక్, యూనివర్సిటీ అధ్యక్షుడు హరినాయక్, రాజ్‌కుమార్,శశికుమార్, సాయికుమార్, హరికృష్ణలు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కాలే పుల్లారావు

తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 3 ప్రభాతవార్త: ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లాల పర్యటన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కాలే పుల్లారావు సోమవారం తిరుపతి విచ్చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్,గనులు,అటవీ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.తాను ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటన విశేషాలను మంత్రి పెద్దిరెడ్డికి పుల్లారావు వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు,నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## 5న చంద్రగిరిలో చెవిరెడ్డి "ఫ్రీ హెల్త్ చెకప్"

చంద్రగిరి, జూలై 3 ప్రభాతవార్త: ఈ నెల 5 నుండి చంద్రగిరిలో ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏర్పాటు చేయతలపెట్టిన "ఫ్రీ హెల్త్ క్యాంప్" ప్రజలకు చేరవేయడంలో సమష్టి కృషి అవసరమని సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహణపై ప్రజాప్రతినిధులు, వాలంటీర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రగిరి బాయ్స్ హైస్కూల్, గర్ల్స్ హై స్కూల్, అక్కగార్ల కాలనీ స్టార్ యూత్ గ్రౌండ్, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయం వద్ద, కొత్తపేటలోని జెఆర్‌కెఆర్ ఎంపిపి స్కూల్ నందు ఫ్రీ హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో రూ.2950/-లు విలువ కలిగిన 43 రకాలు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిపై ప్రజలను చైతన్య పరచి వైద్య పరీక్షలకు వచ్చే వారికి ఉచితంగా భోజనం అందించనున్నట్లు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, మాదవరెడ్డి, అజీజానుస్రత్ బహార్, ఈఓ మహేశ్వరయ్య, నాయకులు గోవర్ధన్ గుప్తా, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, బండారు హేమచంద్రారెడ్డి, కొత్తపాటి కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం బాదూరులో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



రామచంద్రాపురం, జూలై 3 ప్రభాతవార్త: కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 దశాబ్దాల క్రితం విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక సోమవారం గురుపౌర్ణమి రోజున జరిగింది. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పించిన గురువులు రఘునాథరెడ్డి, సంపత్, కృష్ణారెడ్డి, రామ్మూరి , నారాయణ రెడ్డిలను దుశ్శాలువలతో ఘనంగా సన్మాంచారు. ఈ క్రమంలో గురువులు, విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం గురువులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యశిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరన్నారు. తాము పూర్వం చదువుకున్న ప్రాంతాలను సందర్శించి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందపడుతున్నట్లు తెలిపారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త బి.ఎన్.రెడ్డికి ఘనివాళి



రామచంద్రాపురం, జూలై 3 ప్రభాతవార్త: ప్రముఖ పారిశ్రామిక వేత్త బి.ఎన్.రెడ్డి సమాధి వద్ద సోమవారం పలువురు ప్రముఖులు ఘన నివాళులర్పించారు. బిజెపి నాయకులు సైకం జయ చంద్రారెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాలి భానుప్రకాష్, డిసిసిబి అమాస రాజశేఖర్‌రెడ్డి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు ప్రియాంక, నవీన్‌కుమార్‌లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, కొట్టే నరశింహారెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, వసంత నాయుడు మురళి, లీలామోహన్, రామిరెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మరో షిరిడీగా మారిన రేణిగుంట



రేణిగుంట, జూలై 3 ప్రభాతవార్త: గురు పూర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం రేణిగుంట పట్టణం సాయి నామస్మరణతో మారు మోగింది. జీఎం వీధిలో కొలువుదీరిన శ్రీ సాయినాథునికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. భజన కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. సాయి భక్తుల భక్తి ప్రపత్తులు రేణిగుంటను మరో షిరిడీని తలపించేలా చేసింది. పలువురు శ్రీ సాయినాథునికి స్వయంగా అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం దాదాపు 5 వేల మందికి సాయినాథుని ప్రసాదాన్ని మహా అన్నదాన రూపంలో వడ్డించారు. సాయంత్రం శ్రీ సాయి బాబా భక్తులను కటాక్షించడానికి పురవీధుల్లో ఊరేగారు. భక్తులు బాబా దివ్య స్వరూపాన్ని దర్శించుకుని తన్మయత్వం చెందారు. ఆలయంలో ఈ సాయికి సమర్పించిన హారతులు అద్భుతంగా నిర్వహించారు.

## చక్కెర కర్మాగారాన్ని ప్రారంభించాలి : బొజ్జల సుధీర్‌రెడ్డి



రేణిగుంట, జూలై 3 ప్రభాతవార్త: రేణిగుంట మండలం గాజుల మండ్యం శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర కర్మాగారాన్ని పున: ప్రారంభించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రేణిగుంట పాత చెక్‌పోస్టు రోడ్డు మార్గంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో సోమవారం సుధీర్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ చక్కెర కర్మాగారాన్ని లిక్విడేషన్‌చేయకూడదన్నారు. ఎన్నికలకు ముందు వైసీపీ నేతలు ఇచ్చిన వాగ్దానం మేరకు కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. కర్మాగారం లిక్విడేషన్ చేస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 6 వేల మందికి నష్టం జరుగుతుందని బాధను వ్యక్తంచేశారు. సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు నెల్లూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## డిల్లీబాబు కుటుంబాన్ని గాలి భానుప్రకాష్ పరామర్శ

నింద్ర,జూలై 03 ప్రభాతవార్త : మండలంలోని చవరంబాకం గ్రామంలో నివాసము యుండు తెలుగుదేశం సినియర్ నాయకులు,మండల మాజీ టిడిపి అధ్యక్షులు లోకనాదం నాయుడు అన్న జగన్నాధంనాయుడు కుమారుడు డిల్లీబాబు సోమవారం ఆకస్మికంగా మృతి చెందినాడు.మృతి చెందిన డిల్లీబాబు కుటుంబాన్ని నగరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గాలి భానుప్రకాష్ పరిమర్శించి,అతని పార్థిదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈసందర్భంగా గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ డిల్లీబాబు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.

## చిలకం రామచంద్రారెడ్డి చిరస్మరణీయుడు



విజయపురం, జూలై 3 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చిలకం రామచంద్రారెడ్డి చిరస్మరణీయుడని సోమవారం మండలంలోని ఆయన స్వగృహంలోని జరిగిన ద్వితీయ వర్ధంతికి విచ్చేసిన ప్రముఖులు పేర్కొన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా, నిస్వార్థపరుడిగా మన్నన పొందారని కొనియాడారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రాజకీయ జీవితం మొదలు పెట్టిన ఆయన సమితి అధ్యక్షుడిగా, బిజెపిలో ఉమ్మడి రాష్ట్రానికి అధ్యక్షుడిగా రెండు సార్లు పనిచేశారని తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకుడు చిలకం ఈశ్వరప్రసాద్, జనసేన జిల్లా కార్యదర్శి స్వామినాథన్, నాయకులు నారాయణస్వామినాయుడు, రమేష్, యుగంధర్‌రాజు, పురుషోత్తంరెడ్డి, జలజాక్షి తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్‌లో నూతన కార్యాలయం ప్రారంభించిన సదాభార్గవి



తిరుపతి టౌన్, జులై 3 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్‌లో సిఫార్ బిల్డింగ్ 4వ అంతస్థులో టిటిడి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫుల్ అడిషనల్ చార్జి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదాభార్గవి పూజ కార్యక్రమంను నిర్వహించి సంచాలకులు, ఉపకులపతి నూతన కార్యాలయంను ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరిం టెండెంట్ డా.రామ్ తెలియజేసారు. ఈ సందర్భంగా సదాభార్గవి మాట్లాడుతూ టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఈవో ఎవి దర్మారెడ్డి ఆదేశాల మేరకు జులై 1వ తేది నుండి ఫుల్ అడిషనల్ చార్జ్ స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిటిడి అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా. సునీల్, డిప్యూటీ ఇఓ హెచ్‌ఆర్‌ఐటి మేనేజర్ సందీప్ రెడ్డి, స్విమ్స్ డీన్ డా.అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డా.అపర్ణ బిట్ల, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. వనజాక్షమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, శ్రీ బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి స్పెషల్ ఆఫీసర్ డా. జయచంద్రారెడ్డి, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. శరణ్ బి సింగ్, సీనియర్ ప్రొఫెసర్ డా. రాజశేఖర్, వివిధ వైద్య విభాగాధిపతులు, టిటిడి ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాలు ఉన్నతాధి కారులు, స్విమ్స్ ఉన్నతాధికారులు, టిటిడి ఎంప్లాయిస్ బ్యాంక్ ప్రెసిడెంట్ చీర్ల కిరణ్, డైరెక్టర్లు, స్విమ్స్ ఉద్యోగులు, టిటిడి ఉద్యోగులు, టిటిడి ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో వుంటా...ఆశీర్వదించండి : గాలి జగదీష్



పుత్తూరు, జూలై 3 ప్రభాత వార్త : ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో వుంటూ సేవ చేస్తానని తనను ఆశీర్వదించాలని దివంగత నాయకుడు గాలి ముద్దుకృష్ణమనాయుడు తనయుడు, జిఎంకె ట్రస్ట్ అధినేత గాలి జగదీష్ తెలిపారు. సోమవారం మండలంలోని కెబిఆర్ పురం పంచాయతీలో ఆయన పర్యటించారు. మాట్లాడుతూ తన తండ్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ప్రజా సేవ చేశారని గుర్తు చేశారు. నగరి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. జిఎంకె ట్రస్ట్ ఆధ్వర్యంలో గతేడాది, ఈ సంవత్సరం జూన్ నెలల్లో తాను గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించే విధంగా లక్షలాది రూపాయల నగదు బహుమతులతో క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహించినట్టు తెలిపారు. తుపాను బాధితులకు సహాయం అందించానని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు అమలు చేస్తానని తెలిపారు. స్థానికులు, మహిళలు జగదీష్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సొరకాయలు, మోహన్‌రాజు, చిన్నా, లోకేష్, షణ్ముగం, మణి తదితరులు పాల్గొన్నారు.

## నటయశస్వి ఎస్వీఆర్‌కు ఘన నివాళులు



తిరుచానూరు, జులై 3 ప్రభాతవార్త : పౌరాణిక, చారిత్రాత్మ, సాంఘిక చిత్రాలతో తనదంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్న నటయశస్వి ఎస్వీ రంగారావని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి అన్నారు. వారి 105వ జయంతిని పురస్కరించుకుని సేవానిరతులు డా.ఎస్‌కె ఫరీద్ బాబు దంపతులు, కొట్టే సుబ్రమణ్యం రెడ్డిని ఘనంగా సత్కరించారు. సంఘసేవలో తనదంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ఫరీద్‌బాబాకు కళాకౌముది ఎస్‌విఆర్ అవార్డును అందజేసారు. కొత్తపల్లి మునిరత్నం, కెఎన్ రాజా, కొత్తపల్లి శంకరయ్య, టి.సుబ్రమణ్యం రెడ్డి, హరినాథ్, ఇర మునిశేఖర్, మేకల గంగయ్య, చంద్రబాబు నాయుడు, కె.కేశవులురెడ్డి, ఎన్. వెంకటస్వామి, డా. ఆమూరి సుబ్రమణ్యం కళాకారులు పాల్గొన్నారు.

## మిరపకాయపై 'అల్లూరి సీతారామరాజు' చిత్రం



కాణిపాకం, జూలై 3 ప్రభాతవార్త: అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాల ఆర్ట్‌మాస్టం దామోదరాచారి మిరపకాయపై అల్లూరి చిత్రాన్ని చిత్రీకరించారు. స్వాతంత్ర్యం కోసం మన్యం గిరిజనులను ఏకం చేసి గెరిల్లా పద్దతితో బ్రిటీష్ వారిపై సాయుధ పోరాటం చేసి వారి గుండెల్లో నిదురపోయాడు. బ్రిటీష్ నిరంకుశ పోలీస్ స్టేషన్‌లపై 'మిరపకాయ టపా' పేరుతో ముందుగా తెలియపరచి ఆయుధాలు దోచుకునే అల్లూరి చిత్రాన్ని మిరపకాయపై చిత్రకారుడు దామోదారాచ్చారి చిత్రీకరించాడు.

## కీర్తి పతాకం ఎగరవేసిన కుందనశ్రీ



గంగవరం, జూలై 3, ప్రభాతవార్త : ఓ మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన కుందనశ్రీ(9) అనే చిన్నారి రాష్ట్ర స్థాయిలో జరిగిన చెస్ పోటీలలో ప్రథమ స్థాయిలో నిలిచి కీర్తి పతాకం ఎగరవేసింది. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరంకు చెందిన సిపి బాలులేఖ్య దంపతుల కుమార్తె సిబి కుందనశ్రీ అనే చిన్నారి చిత్తూరులోని న్యూయార్క్ పాఠశాలలో ఈనెల 2న ఆల్ చిత్తూరు చెస్ డెవలప్‌మెంట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎపి స్టేట్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించినట్లు ఆల్ చిత్తూరు చెస్ డెవలప్‌మెంట్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో మొదటి ర్యాంక్‌ను కైవసం చేసుకున్న కుందనశ్రీను పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు, కుటుంబ సభ్యులు, అసోషియేషన్ సభ్యులు అభినందించారు. కుందనశ్రీ చెస్ పోటీలలోనే కాక అండర్ 11 క్రికెట్ ఆడుతూ జిల్లా స్థాయిలో ప్రశంసలు అందుకుంటుంది.

## కాణిపాకం ఆలయానికి 4 లక్షలు విరాళం



కాణిపాకం, జూలై 3 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలకు ఇద్దరు భక్తులు సోమవారం నాలుగు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు ఒంగోలుకు చెందిన వి.రాజేష్ బాబు అనే భక్తుడు శ్రీసిద్ది వినాయక గోంసరక్షణ ట్రస్ట్‌కు 2,01,266 రూపాయలు, శాశ్వత నిత్యాన్న దాన పథకంకు 1,00,662 రూపాయలను విరాళంగా అందజేశారు. అలాగే తూర్పు గోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి 1,01.116 విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొతా_న్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ రంగస్వామిలకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, సురేష్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



చంద్రగిరి, జూలై 3 ప్రభాతవార్త: స్థానిక పాతపేటలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు వేకువ జామున 4.30 గంటలకు స్వామి వారికి కాగడ హారతి, 6 గంటలకు అఖండదీప ప్రజ్వలన, 7 గంటలకు అభిషేకం, అలంకరణ, 8.30 గంటలకు సర్వదర్శనం, ప్రసాద వితరణ గావించారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, 12.30 గంటలకు అన్నసంతర్పణ (భక్తులకు అన్నదానం) చేశారు. సాయంత్రం 6 గంటలకు ధూప్ హారతి, 7 గంటలకు గ్రామత్సవం, 10 గంటలకు శేజ్‌హారతి సమర్పించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లను గావించారు. చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి సోమవారం రాత్రి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

### సాయినాధుడి పాదాల చెంత గురుపౌర్ణమి వేడుకలు

చంద్రగిరి, జూలై 3 ప్రభాతవార్త: గురుదేవులైన వ్యాస మహర్షి జన్మదినం, మన షిరిడి సాయినాధుడికి అత్యంత పవిత్రమైన గురుపౌర్ణమి రోజున సాయినాధుడి పాదాల చెంత వేకువజాము నుండి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పద్మశ్రీ మంచు మోహన్‌బాబు తెలిపారు. షిరిడీ సాయిబాబాకు పరమ భక్తుడైన మోహన్‌బాబు తన ఆరాధ్యదైవానికి అద్భుతమైన ఆలయాన్ని తన విద్యా సంస్థల నడుమ నిర్మించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో విశేషఅలంకరణలు గావించి, ఏ.రంగంపేటతో పాటు చెన్నై, మైసూర్ నుండి కళాకారులను తీసుకువచ్చి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# సెక్యూరిటీని చితకబాదిన భక్తులు



శ్రీకాళహస్తి, జూలై 3 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల ఇష్టారాజ్యం, దొడ్డిదారి దర్శనాలు, పలుకుబడికి గేట్లు తెరచుకుంటున్న విధానాలు కొందరు సిబ్బంది పాలిట శాపంగా మారింది. ఆలయంలో విధి విధానాలు, పద్దతులు గతి తప్పాయి. దాంతో గేట్ల వద్ద ఉన్న సెక్యూరిటి సిబ్బంది, హోం గార్డులు, రెగ్యూలర్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం స్వామి ధ్వజస్థంభం వద్ద విధి నిర్వహణలో ఉన్న ఓ సెక్యూరిటి గార్డును 'భక్తులు దుమ్మురేగొట్టిన' సంఘటనతో సిబ్బందిలోవిషాదం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం సాధారణంగానే ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఈ సోమవారం గురుపౌర్ణమి కావటంతో ఇంకా రద్దీ పెరిగింది. అయితే కొందరు దళారులు, దేవస్థానం సిబ్బంది(ప్రోటోకాల్) దర్జాగా గేట్లు తెరచి భక్తులను తీసుకెళుతుండగా క్యూలైన్లలో ఉన్న భక్తులు అసహనానికి గురయ్యారు. ఈ నేపధ్యంలో మధ్యాహ్నం స్వామి వారికి 'నైవేద్యం' సమర్పణకు కొంత సేపు క్యూలైన్లను ఆపారు. అయితే అప్పటికే క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్న భక్తుల ఓపిక నశించింది. దాంతో తిరగబడ్డారు. సెక్యూరిటిని చితక బాదారు. ఆతను ఎందుకు క్యూలైన్ ఆపామోచెబుతున్నా భక్తులకు భాష అర్థం కాలేదు. అయితే అందుబాటులో ఉన్న ఎఇఓ ప్రోటోకాల్ డ్యూటీలకు పరిమితమయ్యారు. దాంతో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది. సాక్షాత్తు స్వామి గర్భగుడి ముందు భక్తులు సెక్యూరిటి గార్డును చితకబాదినా పట్టించుకునే దిక్కులేదు.

**ఎందుకు ఈ అనిశ్చిత:**

గతంలో నైవేద్యం అందించే సమయంలో క్యూలైన్లను ఆపేవారు. కానీ ప్రస్తుతం దక్షిణామూర్తి ఆలయం వద్ద, అలంకార మండపం ఎదురుగా, ధ్వజస్థంభం వద్ద క్యూలైన్లను ఏర్పాటు చేసారు. దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. గతంలో ఇన్ని అడ్డంకులు ఉండేవి కాదు. ఈ పరిస్థితిని అధికారులు ఎందుకు పరిగణలోకి తీసుకోవటం లేదో ఆ ముక్కంటీశునికే ఎరుక!

## సహకార చక్కెర ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోండి

### సిఎంకు యూనియన్ అధ్యక్షుడు వినతి



పుత్తూరు, జూలై 3 ప్రభాతవార్త :రాష్ట్ర వ్యాప్తంగా మూతపడిన సహకార చక్కెర కర్మాగారాల్లో ఉద్యోగులు, కార్మికులకు వేతన బకాయిలు చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార చక్కెర ఫ్యాక్టరీల ఉద్యోగ, కార్మిక ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రావిళ్ల మాధవ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చక్కెర కర్మాగారాలు మూతపడడం వల్ల వందలాది కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు తమకు న్యాయబద్ధంగా రావాల్సిన బకాయిల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది మృతి చెందారని, అయినా వారి కుటుంబాల పట్ల ప్రభుత్వం కనికరం చూపించకపోవడం దారుణమని తెలిపారు. పాదయాత్ర, ఎన్నికల ప్రచారాల్లోనూ చక్కెర ఫ్యాక్టరీల కార్మికులను ఆదుకుంటానని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా నెరవేరలేదని తెలిపారు. బకాయిల వరకూ సుమారు రూ. 95 కోట్లు చెల్లించాల్సి వుండగా, మృతి చెందిన, పదవీ విరమణ పొందిన కార్మికులకు పిఎఫ్, గ్రాట్యుటీ కూడా ఇప్పటికీ చెల్లించకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2000 కుటుంబాలకు చెందిన సమస్య కావడం వల్ల ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి మూతబడిన చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగ, కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం వుందని తెలిపారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.సూర్యనారాయణ, ఎస్వీ చక్కెర ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు మనోహర్ ఆచ్చారి పాల్గొన్నారు.

## ఓజిలిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



ఓజిలి, జులై 3 ప్రభాతవార్త : గురుపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని ఓజిలిలో తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు సూర్యప్రకాష్ రావు, వల్లూరు రమేష్ బాబు, వల్లూరు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఓజిలి సాయిబాబా మందిరంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక అలంకరణలు చేసి పూ జలు చేశారు. ఆలయంలో భక్తులకు అన్న దానం, తీర్థప్రసాదాలు అందజేసారు. ఓజిలి మండల ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు బాగా కురిసి రైతులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గురుపూర్ణిమను పురస్కరించుకుని ఓజిలి మండలంలోని ఓజిలి, మానమాల గ్రామాలలో గల సాయి బాబా దేవాలయాల్లో వివిధ రకాల పుష్పాలు విద్యుత్ దీపాల అలంకారాలతో సుందరంగా నూతన శోభను సంతరించుకున్నాయి. ఓజిలిలో సూర్యప్రకాష్ రావు కుటుంబ సభ్యులు, మానమాలలో హరినాథ్ రెడ్డి శోభారాణి దంపతులు కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణతో పాటు పూజలు అభిషేకాలు అర్చనలు జరిపారు. విచ్చేసిన భక్తులకు గ్రామ ప్రజలకు అన్న ప్రసాదాలను అందజేసారు. అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు విచ్చేసి స్వామి వారి ఆలయంలో పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి విగ్రహంను ఘనంగా ఉత్సవ కార్యక్రమం జరిపారు.

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా చూడాలి : కలెక్టర్, జేసిలు సూచనలు

తిరుపతి కలెక్టరేట్, జులై 3 ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన వినతులపై పరిష్కారం చూపాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని, పరిష్కరించిన వినతులు రీఓపెన్ కారాదని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమై ప్రభుత్వ శాఖలకు అందిన వినతులు పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తూ పురోగత చూపని మండల అధికారులను పంచాయితీ, సచివాలయ సిబ్బందిని వర్చువల్ విధానంలో సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్, జేసి డికె బాలాజీ పలు సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్నకు చెబుదాం ప్రాధాన్యత ఇవ్వాలని మనం ఇచ్చే సమాధానం వల్ల, సరిగా పరిష్కరించని కారణంగా వినతులు రీఓపెన్ అవుతున్నాయని సంతృప్తికరంగా లేని మండలాలుగా ఆర్‌సి పురం, రేణిగుంట, వైవి పాలెం, చిన్నగొట్టిగల్లు వున్నాయని ఖచ్చితమైన సమాధానం అర్జీదారులకు అందించి ఫోటో అప్ లోడ్ చేయాలని అపుడే అర్జీదారు తిరిగి ఫిర్యాదు చేయాలన్నారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా చూడాలని ప్రధానంగా 5,7,10 తరగతుల విద్యార్థులు తప్పనిసరి పై తరగతులకు వెళ్లేలా చూడాలని ఈ తరగతుల వారు ఒక్కరు కూడా ఒడి మానరాదు. తప్పనిసరి ఏ స్కూల్‌లో చేరారో చూడాలన్నారు. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా సమీక్ష నిర్వహిస్తున్నారని అన్నారు. నాడు నేడు పనుల పురోగతి వుండాలని అన్నారు. . ఉపాధి హామీ పథకం పనులు నిర్దేశించిన మేరకు జిల్లాలో 80 శాతం మాత్రమే పురోగతి కనిపిస్తోంది. వంద శాతం జరగాలని అన్నారు. తొట్టంబేడు, డక్కిలి, చిన్నగొట్టిగల్లులలో పనులు తగ్గాయని అన్నారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, లీగల్ సెల్ శ్రీనివాస్, సిపిఓడిఎల్‌డిఓ సుశీల దేవి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయితీ అధికారి శంకరనారాయణ, డిఇఓ శేఖర్, డిఎంహెచ్‌ఓ శ్రీహరి, జిల్లా సురక్ష టాస్క్‌ఫోర్స్ అధికారులు పాల్గొనగా వర్చువల్ విధానంలో డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

### డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, జులై 3 ప్రభాతవార్త : తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా అందరి సహకారంతో పని చేస్తున్నామని తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, ఆ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె బాబు, కార్పొరేటర్ ఆంజినేయులుతో కలిసి భూమన అభినయ్ రెడ్డి 12 డివిజన్ కెనడి నగర్‌లో నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అభివృద్ధికి తమ నగర పాలక సంస్థ కౌన్సిల్ పూర్తి స్థాయిలో పని చేస్తున్నదన్నారు. మాస్టర్ ప్లాన్‌రోడ్లతో తిరుపతి ప్రజలకు సౌకర్యవంతంగా రహదారులు అందుబాటులోకి వచ్చాయని, నగరంలో ట్రాఫిక్ తీవ్రతను తగ్గించేందుకు నిర్మించిన ఫ్లై లెవ్వుల వలన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అభినయ్ తెలిపారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, 12వ డివిజన్ కార్పొరేటర్ ఎస్‌కె బాబు మాట్లాడుతూ 40 లక్షలతో తమ డివిజన్‌లో సిసి రోడ్లు, అంకాలమ్మ గుడి నుండి ఓల్డ్ వెంకటేశ్వర థియోటర్ వరకు తారు రోడ్డు నిర్మించేందుకు సహాయ సహకారాలు అందించిన డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎస్‌కెబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సంజీవ్ కుమార్, మాజీ జెడిపిటిసి వెంకటముని రెడ్డి, హరినాథ్, మురళీ, రమేష్ రెడ్డి, కుమార స్వామి, జ్ఞానకుమార్ శేఖర్, రఫీ హింధూస్థాని తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ద్వారా వచ్చిన సమస్యలకు,మొదటి ప్రాధాన్యత : జిల్లా ఎస్పి



తిరుపతి క్రైం, జులై 3 ప్రభాతవార్త : స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజల సమస్యలకు, ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్పి కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లా ఎస్పి ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను కుశలంగా అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులందరితో ఎస్పి మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబం కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు చేశారు. స్పందన ఫిర్యాదులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు, ఫిర్యాదులను చట్టప్రకారం విచారణ జరిపించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.

## సెంట్రల్ బస్ స్టేషన్‌ను సందర్శించిన ఆర్టీసీ కడప జోన్-4 ఈడి

తిరుపతి ప్రెస్‌క్లబ్, జూలై 3 ప్రభాతవార్త: కొద్ది రోజుల క్రితమే కడప జోన్-4 ఎక్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.వెంకటేశ్వరరావు మొదటి సారిగా సోమవారం తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేశారు. ఈ సందర్భంగా ఏపిఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి(డిపిటిఓ) తిమ్మాడి చెంగల్‌రెడ్డి ఈడికి సాదరంగా ఆహ్వానం పలికి పుష్పగుచ్ఛమందచేసి అభినందనలు తెలియచేశారు. అనంతరం ఈడి తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్, అలాగే బస్ స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ బస్సుల ఛార్జింగ్ పాయింట్లను సమీక్షించారు. అక్కడి నుండి నేరుగా అలిపిరి డిపోను, అలాగే బాలాజి బస్ స్టేషన్‌ను సందర్శించి, విద్యుత్ బస్సులను సమీక్షించి, వాటి నిర్వహణ గురించి డిపిటిఓ చెంగల్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ నరసింహులు, బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి.రామచంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక లావాదేవీలే భక్తవత్సలం హత్యకు కారణమా...!



వడమాలపేట, జూలై 2 ప్రభాతవార్త: ఆర్థిక లావాదేవీలే భక్తవత్సలం హత్యకు కారణమై ఉండ వచ్చునన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన వడమాలపేట మండలం కదిరిమంగళం జాతీయ రహదారి పక్కన భక్తవత్సలం మృతదేహం పడి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. వడమాలపేట ఎస్ఐ రామాంజనేయులు వద్ద నుంచి సమాచారం తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అనుమానాస్పదంగా మృతి చెందిన వ్యక్తి చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం వెంగంపల్లి గ్రామానికిచెందిన భక్తవత్సలంగా గుర్తించామన్నారు. భక్తవత్సలం హత్య కేసును వివిధ కోణాల్లో పరిశీలిస్తున్నామని, ఇది రాజకీయ హత్యగా భావించడం లేదని, ఆర్థిక లావాదేవీలు వల్ల కిడ్నాప్ చేసి హత్య చేసి ఇక్కడ వదిలి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గతంలోరియల్ ఎస్టేట్ వ్యాపారంలో చాలా మందితో ఆర్థిక లావాదేవీలుపై ఫిర్యాదులు ఉన్నట్లు ఆయన తెలిపారు. పోస్టుమార్టం రిపోర్టు అనంతరం కొంత స్పష్టత వస్తుందని మృతుడు భార్య లలిత, కుటుంబ సభ్యుల నుంచి సమాచారం సేకరించినట్లు డీఎస్పీ తెలిపారు.

## విశేషాలంకరణలో సాయినాధుని దివ్యదర్శనం



శ్రీకాళహస్తి, జూలై 3 ప్రభాతవార్త : గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని సాయినాధుని ఆలయాలు, కన్యకా పరమేశ్వరి ఆలయాలతోపాటు శ్రీకాళహస్తీశ్వ రాలయం భక్తులతో కిట కిటలాడింది. ఎటు చూసినా ఆధ్యాత్మిక చింతన చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి -చెన్నై రోడ్డులోని సాయినాధుని ఆలయంను కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసారు. ఆలయం ఆవరణలో భక్తులో సాయినాధుని నామస్మరణతో పునీతం చేసారు. బాబా విగ్రహాన్ని చక్కగా ముస్తాబు చేసారు. ఉదయం నుంచి బాబాకు అభిషేకాలు, అలం కరణలతో ముస్తాబులు చేసారు. కాగా కర్నాలవీధిలో వెలసి షిరిడిసాయినాధుని ఆలయంలో భక్తుల రద్దీ ఏర్పడింది. ఆలయంను సర్వాంగ సుందరంగా ప్రత్యేకంగా తెప్పించిన పూలతోముస్తాబుచేశారు. ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకోడానికి అధికసంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు దర్శనం చేసుకున్న భక్తులకు ఉచితంగా తీర్థప్రసాదాలను అందించారు. భక్తులకు సదుపాయాలను ఆలయ నిర్వాహకులు జూలుగంటి గోపి ఏర్పాటు చేసారు.

భరద్వాజతీర్థంలో..

భరద్వాజతీర్థం సమీపంలో సమాధి చెంది ఉన్న అవధూత శ్రీవేణుగోపాల స్వామి సమాధివద్ద మంగళవారం గురుపౌర్ణమి వేడుకలను అత్యంత వైభంగా నిర్వమించారు. మద్యాహ్నం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గరికపాటిరమేష్‌బాబు, వాసుయాదవ్, చంద్రశేఖర్, డిల్లీకుమార్, ముని శంకరయ్య, గిరి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

